
ప్రజాశక్తి
గురువారం 4 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు




పారిశుధ్య పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను క్రమం తప్పకుండా చేపట్టేలా పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ ఆదిత్య నగర్, స్వామిదాస స్కూల్ తదితర ప్రాంతాలలో పర్యటించారు.డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో డ్రైను కాలువలలో పూడికతీత పనులు జరగక మురుగు ప్రవాహం ఆగి ఉండటాన్ని కమిషనర్ గుర్తించి, వెంటనే పూడికతీత పనులను చేపట్టాలని ఆదేశించారు.




కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా చిల్డ్రన్స్ పార్కును సందర్శించారు. పార్క్ ప్రధాన మార్గం, పరిసర ప్రాంతాలలో వివిధ రకాల వీధి వ్యాపారులు రోడ్డు ఆక్రమించి విక్రయాలు జరపడాన్ని గమనించిన కమిషనర్, వారందరినీ మార్జిన్ పరిధిలోనే వ్యాపారాలు నిర్వహించుకునేలా పర్యవేక్షించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు

కరేడులో బలవంతపు భూసేకరణ ఆపాలి

కందుకూరు రౌండ్ టేబుల్ సమావేశంలో పలు తీర్మానాలు

ప్రజాశక్తి-కందుకూరు

కరేడులో ఇండో సోల్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతపు భూసేకరణ వ్యతిరేకిస్తూ బుధవారం సిపిఐ ఆఫీసులో ఎస్ఏ గౌస్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పేరుతో రైతుల నుండి వేల ఎకరాలు భూములు తీసుకొని అక్కడ ఎటువంటి కంపెనీలు నెలకొల్పకుండా భూ బ్యాంకులను ఏర్పాటు చేస్తూ రైతులను ఇబ్బందులు గురిచేస్తూ కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలుకుతూ ఎదురు తిరిగిన రైతులపై కేసులు పెడుతూ వారికి మనశ్శాంతి లేకుండా చేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చేటప్పుడు రైతుల శ్రేయస్సు కోరే ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తామని అధికారంలోకి వచ్చాక రైతుల నుండి బలవంతపు భూసేకరణ చేస్తున్నారన్నారు. ఇటువంటి ప్రభుత్వాలకు భవిష్యత్తులో తగిన బుద్ధి చెప్పాలన్నారు.కరేడు గ్రామంలో విండో సోలార్ కంపెనీ పేరుతో వేల ఎకరాలు రైతుల నుండి బలవంతంగా సేకరిస్తున్నారన్నారు. రైతులు ఓపక్క మా భూములు ఇవ్వమని గ్రామ సభలో తీర్మానం చేసిన దాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు చిట్టి పాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా కరేడు రైతులు తమ భూములు ఇవ్వమని మాకు ఎటువంటి ఉద్యోగాలు అవసరం లేదని ప్రభుత్వానికి తెగేసి చెప్పిన ప్రభుత్వాలు పట్టి పట్టనట్లు వాటి పని అవి చేసుకుంటూ పోతున్నాయన్నారు. అది కరేడులో కనిపిస్తున్నాయన్నారు. కరేడు గ్రామంలో కొన్ని గ్రామాలు భూమి ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నాయని స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయన్నారు. కరేడు గ్రామంలో 30 యాక్ట్ అమలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కటారి అజయ్ కుమార్ మాట్లాడుతూ కరేడు గ్రామంలోని ఎస్టీ మహిళను భూములు ఇవ్వమని అన్నందుకు ముగ్గురు ఎస్టీ మహిళలపై నాన్ బెయిల బుల్ కేసులు పెట్టి వారిని జైలుకు పంపించిన ఈ ప్రభుత్వాలు నిర్బంధం విధిస్తూ కరేడు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎం లలిత కుమారి, కరేడు బీసీ పోరాట నాయకులు మిరియం శ్రీనివాసులు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిహెచ్ సాగర్, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కనపర్తి శివరాం, లాయర్ పోకూరి కోటయ్య పాల్గొని మాట్లాడారు. కరేడు రైతుల పోరాటానికి మా మద్దతు ఉంటుందన్నారు. ప్రభుత్వం బలవంతపు సేకరణకు ఇచ్చిన జీఓలను వెనక తీసుకునేంతవరకు పోరాడుతామన్నారు. ఈ సందర్భంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టింది. కరేడును బహిరంగ జైలుగా మార్చి 18 వేల ప్రజల స్వేచ్ఛను వాక్ స్వాతంత్ర్యాన్ని హరిస్తున్న 30 ఆక్ట్ ను తక్షణమే ఎత్తివేయాలి.గత ఐదు నెలలుగా బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న కరేడు రైతు కూలీల పైన వారికి మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాల నాయకులు పైన కార్యకర్తల పైన గిరిజన మహిళ పైన పెట్టిన అన్ని రకాల కేసులను రద్దు చేయాలని సమావేశం డిమాండ్ చేస్తు తీర్మానం ఆమోదించింది. అలాగే 4న కరేడు గ్రామ సభకు హాజరై నాలుగువేల మంది రైతు కూలీలు ఇండో సోల్ సోలార్ కంపెనీకి పచ్చని పంట పొలాలు ఇవ్వమంటూ అంటూ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి భూసేకరణ నోటిఫికేషన్ను వెనక్కి తీసుకోవాలని సమావేశం కోరింది. నెల్లూరు జిల్లాలో అతిపెద్ద గ్రామపంచాయతీకి చెందిన 18 వేల గ్రామ ప్రజల అభిప్రాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బలవంతపు భూసేకరణను నిలిపివేయించడంలోనూ రైతులు పై ప్రజాసంఘాల నాయకులు పై గిరిజనుల పై అక్రమ కేసులను పెడుతున్న కరేడు గ్రామ ప్రజల ప్రాథమిక హక్కులను కాలు రాస్తున్న ఒక ప్రజా ప్రతినిధిగా కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే తన బాధ్యతను నిర్వర్తించడంలో వైఫల్యం చెందారన్నారు. పైగా ఇండో సోలార్ కంపెనీకి ఏజెంట్లా వ్యవహరిస్తూ ప్రజలను మోసగించడానికి ప్రయత్నించడాన్ని రౌండ్ టేబుల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. పై తీర్మానాలు రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంచార్లు, సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, కరేడు గ్రామ ఉద్యమ నాయకులు గంజి ప్రసాద్, సిఐటియు గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్,ఐద్వా జిల్లా నాయకురాలు ఎస్. కె మున్వర్ సుల్తానా, సిపిఎం కందుకూరు పట్టణ నాయకులు దాసరి రామారావు, ఎస్.కె మల్లిక, ఎం పద్మ, సిపిఐ నాయకులు ఎస్ రామారావు, కె మురళి, దాసరి వెంకటరావు, బి చంద్రమోహన్, కరేడు గ్రామస్తులు విజయ్ కుమార్, గంజి అభిషేక్, లక్ష్మణరావు, రావినూతల ఆశీర్వాదం పాల్గొన్నారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె అజయ్‌కుమార్

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-సంగం : జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్యతో కలిసి సంగం మండలం, దువ్వూరు గ్రామంలో ధాన్యం రైతులను పరామర్శించి ప్రస్తుత జిల్లాలో ధాన్యం కొనుగోలు గురించి విచారించారు. ఈ సందర్భంగా రైతులు స్పందిస్తూ ఎకరాకు ఈ కారులో రూవేలు40 వరకు పెట్టుబడి పెట్టామన్నారు. ఎరువులు, పురుగు మందుల ధరలు పెరిగిపోవడం దానికి తోడు సరైన సమయంలో రైతులకు యూరియా, పురుగు మందులు అందుబాటులోకి లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామన్నారు. బ్లాక్ మార్కెట్లో యూరియా బస్తా రూ.800, రూ. 900 పెట్టి కొనుగోలు చేసి పంటను పండించామన్నారు ఇంత కష్టపడి పంట పండిస్తే ప్రభుత్వం కనీసం మద్దతు ధర ప్రకటించ పోవడంతో పుట్టి రూ.14 వేలకు రూ.15వేలకు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ జిల్లాలో లేటు రబీ సీజన్లో మూడు లక్షల 50 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారన్నారు. రైతులు అనేక కష్టనష్టాలు పడి పండించారన్నారు. కూటమి ప్రభుత్వం కనీసం యూరియా కూడా సకాలంలో రైతులకు అందించలేక పోయిందన్నారు. దాదాపు జిల్లాలో ఈ సీజన్లో 12 లక్షల పుట్ల ధాన్యం వస్తుందన్నారు. మిల్లర్లు, దళారులు రైతుల కడుపు కొట్టి రైతు దగ్గర నుండి ధాన్యాన్ని గుంజుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తక్షణమే అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతులకు కనీస మద్దతు ధర 22,000 వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



రైతులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

భూసేకరణ సర్వే అడ్డగింత

ప్రజాశక్తి -ఉలవపాడు : భూసేకరణ సర్వే పేరుతో ఉప్పరపాలెం గ్రామంలో సర్వే నిర్వహిస్తున్న అధికారులను గ్రామస్తులు అడ్డుకున్నారు. సర్వే పేరుతో ఉప్పరపాలెం గ్రామాన్ని ఇండో సోలార్ కు అప్పగించాలని వచ్చిన అధికారులను అడ్డుకొని వెనక్కు పంపించారు. గ్రామస్తులు, రైతులు ఎట్టి పరిస్థితుల్లో తమ భూములు, ఇల్లు ఖాళీ చేసేది లేదంటూ తేల్చి చెప్పారు.

జలవనరులను పెంచాలి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :కేంద్రప్రభుత్వంఅమలుచేస్తున్న ఆర్ఆర్ఆర్ (రిపేర్, రెనోవేషన్, రెస్టోరేషన్) స్కీం ద్వారా జిల్లాలో జలవనరులను పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పంటలకు నీటిని సమృద్ధిగా అందించేందుకు, నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భజలాలు పెంచడమే ఆర్ ఆర్ ఆర్ స్కీం ప్రధాన లక్ష్యంగా చెప్పారు.ఈ పథకం ద్వారా రూ.35519.56 లక్షల అంచనా వ్యయంతో జిల్లాలో ప్రతిపాదించిన 220 మైనర్ ఇరిగేషన్ చెరువులను క్షుణ్ణంగా పరిశీలించి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కేంద్రప్రభుత్వ భూగర్భజల విభాగం శాస్త్రవేత్త పెరిక యాదయ్య ద్వారా పీడీ గంగాభవాని, భూగర్భజల డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ విజయభాస్కర్, ఇరిగేషన్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

థీమ్-9పై అవగాహన

నెల్లూరు కార్పొరేషన్ : జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మందిరం లో మహిళా స్నేహ పూర్వక గ్రామ పంచాయతీలుగా ఎంపిక కాబడిన గ్రామ పంచాయతీలకు థీమ్-9 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.భారత ప్రభుత్వం దేశ ప్రాధాన్యతలకు అనుగుణంగా 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను 9- థీమ్స్ గా నిర్ణయించి, మహిళ మరియు బాలిక స్నేహ పూర్వక గ్రామ పంచాయతీ ను థీమ్-9 లో పొందుపరిచారని నిర్వాహకులు అన్నారు. లింగ సమానత్వం, బాల్య వివాహాల నివారణ మహిళలకు, బాలికలకు సమాన అవకాశాలను కల్పించటం, మహిళా రక్షణతదితర అంశములపై అవగాహన కల్పించారు. సిఇఓ, 9 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :మండలంలోని చుండి ఎంపిపి స్కూలు కు అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి హైదరాబాదులో గైల్ కంపెనీలో డిప్యూటీ జనరల్ మేనేజర్ గా పని చేస్తున్న షేక్ మస్తాన్ బాషా సహకారంతో మూడు కుర్చీలను బహూకరించారు. దాత మస్తాన్ కు టీచర్లు అభినందనలు తెలిపారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ వెంకటేశ్వర్ ఉపాధ్యాయుడు కంట్లగుంట శ్రీనివాసులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'కాకాణి'ని కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు : మాజీ మంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డితో ఆ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నెల్లూరులోని కాకాణి ఇంటిలో వీరిద్దరు సమావేశమయ్యారు.కందుకూరు నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల నిర్వహణ గురించి చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో కేడర్ బలంగా ఉందని, మండలాల్లో పార్టీ నిర్మాణం పూర్తి చేయాలని కాకాణి బుర్రా మధుసూదన్ యాదవ్ కు సూచించినట్లు తెలిసింది.



9న మారథాన్

నెల్లూరు : హెచ్ఐవి నివారణపై అవగాహన కార్యక్రమాలలో భాగంగా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, వైద్య ఆరోగ్యశాఖ, స్పోర్ట్స్ అథారిటీ, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదిన 5 కి.మీ పరుగుపందెం (మారథాన్) నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి వి.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరుగుపందెంలో విద్యార్థులు, ట్రాన్స్‌జెండర్ పాల్గొనొచ్చని తెలిపారు. వీరందరూ 17 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులకు, విద్యార్థినులకు, ట్రాన్స్‌జెండర్లకు విడివిడిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలల్లో పాల్గొనేందుకు ఉత్సాహం కలిగిన వారు పేర్లు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :భుజం నొప్పితో సుదీర్ఘకాలంగా బాధపడుతున్న వారి కోసం నెల్లూరు అపోలో స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రత్యేక స్క్రీనింగ్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు హాస్పిటల్ డైరెక్టర్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ శ్రీరామ్ సతీష్ పేర్కొన్నారు. బుధవారం అపోలో వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం 999/- రూపాయలకే స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ 31వ తేదీ వరకు ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందన్నారు. సమావేశం యూనిట్ హెడ్ బాలరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

7న సిఐటియు రూరల్ మహాసభ

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వం హమాలీ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని, అందులో భాగంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, సిఐటియు రూరల్ కార్యదర్శి కె.పెంచలనరసయ్య డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఏసి కూరగాయల మార్కెట్ హమాలీ కార్మికుల విశ్రాంతి భవనంలో ఏసి కూరగాయల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాయకులు మాట్లాడుతూ హమాలీ కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఏసి కూరగాయల మార్కెట్ పరిధిలో పనిచేస్తున్న హమాలీ కార్మికులు, చిరు వ్యాపారస్తులు తమ సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలకు సిద్ధంగా కావాలన్నారు. ఈ నెల 7న ఎ.వి.ఎస్ కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న సిఐటియు రూరల్ మహాసభకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.



నూతన కార్యవర్గం

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం 9 మందితో హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా కే. రత్తయ్య, బి. అంజిరెడ్డి ట్రెజరర్ గా సిహెచ్ తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బి. నాగిరెడ్డి, పి శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్లకు సూచనలు


ప్రజాశక్తి-నెల్లూరు :

నగరంలోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఆరోగ్య నెలకు సంబంధించిన ల్యాబ్ టెక్నీషియన్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ సమావేశం ఏడిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వలి, డిఎంఓ ఇ.హుసేనమ్మల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏడిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ఇంటెన్స్ ఫైడ్ టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం జూన్ నెల 2 నుంచి ప్రారంభించామన్నారు. భాగంగా 60 ఏళ్ల పైబడిన వారు, ఐదు సంవత్సరాల క్రితం టిబి వచ్చినవారు, మూడు సంవత్సరాల క్రితం టిబి వచ్చిన వారి ఇంట్లో ఉన్న కాంటాక్ట్, డయాబెటిక్, స్మోకర్స్ , పోషకాహార లోపం, హెచ్ఐవి తో బాధపడేవారి గురించి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించి తగిన చికిత్సలు అందజేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారిణి ఇ. హుసేనమ్మ,రిజర్వ్ సబ్ యూనిట్ అధికారి ఓ.జయరామ్ పలు సూచనలు చేశారు. నెల్లూరు సబ్ యూనిట్ అధికారి బి.సుధాకర్ రెడ్డి తగు చూచనలు,సలహాలు అంద జేశారు. మలేరియా ఆఫీస్ సిబ్బంది, జిల్లా ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

జిజిహెచ్ సూపరింటెండెంట్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు

ఎసిఎస్ఆర్ ప్రభుత్వ సర్వజనవైద్యశాల రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ మాధవిని నియమిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆమె బుధవారం బాధ్యతలు స్వీకరించారు. జిజిహెచ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ మాధవిని మర్యాదపూర్వకంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె యూనియన్ నాయకులనుద్దేశించి మాట్లాడుతూ అన్ని తరగతుల సిబ్బంది సహకారంతో రోగులకు సమర్థవంతంగా వైద్యసేవలు అందించాలని కోరారు. యూనియన్‌గా మా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని గౌరవ అధ్యక్షుడు నరమాల సతీష్‌కుమార్ తెలిపారు. జిల్లా కార్యదర్శి సందాని బాషా, కార్యవర్గ సభ్యులు రమణయ్య, మోహన్ రాజు, సామెల్, ధనశేఖర్, సురేష్, లవ్ కుమార్, సురేంద్ర ఉన్నారు.



జాతీయ స్థాయి బాలుర బాస్కెట్‌బాల్ జట్టుకు

గాయత్రి డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-కందుకూరు : శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్న చదలవాడ హేమంత్ జాతీయ స్థాయి పోటీలకి ఎంపికయ్యాడు. ఆగస్ట్ 14 నుండి 17వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో జరిగిన 42వ జూనియర్ బాలుర బాస్కెట్‌బాల్ పోటీలలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకి ఎంపికైన అత్యుత్తమ ప్రదర్శన చేసి రాష్ట్ర జట్టుకి ఎంపికయ్యాడు. పిఠాపురంలో జరిగిన రాష్ట్ర శిక్షణ శిబిరంలో పాల్గొని పంజాబ్ రాష్ట్రంలోని లూథియానా లో సెప్టెంబర్ 2 నుంచి 9వ తేదీ వరకు జరుగు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున ఆడేందుకు ఆంధ్రప్రదేశ్ జట్టు బయలుదేరి వెళ్లింది.ఉమ్మడి ప్రకాశం జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ద్వారా శిక్షణ పొంది, రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కళాశాల సహకారంతో తన తల్లి కామాక్షి నాయుడు ప్రోత్సాహంతో ఈ పోటీలలో పాల్గొంటూ తనకు సహకరించిన జిల్లా అసోసియేషన్, స్టేట్ అసోసియేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపాడు. వామంత్ కి అసోసియేషన్ ప్రెసిడెంట్ పరిటి రవీంద్ర,సెక్రటరీ తొట్టెంపూడి సుబ్బారావు, గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ సిహెచ్ రామకృష్ణారావు,విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్ భరద్వాజ్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాసరావులు అభినందనలు తెలిపారు.



హేమంత్



శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కందుకూరు : కూటమి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా పరిపాలన సాగిస్తోందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు మండలం మహదేవపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ ఇంటూరి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. ఎంఎల్ఎ ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో ఎస్ ఆర్ జి ఎస్ గ్రాంట్ ద్వారా 40 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.పంచాయతీరాజ్ అధికారులు, మండల పార్టీ అధ్యక్షుడు ఉసురెడ్డి కష్టారెడ్డి, గ్రామ అధ్యక్షుడు హరిశ్చంద్ర, నాయకులు నార్నే రోశయ్య, గుల్లా సుధాకర్, దామా అశోక్, గుల్లా సుబ్బయ్య, దామా చెంచయ్య, గుల్లా మాలకొండయ్య, పత్తిపాటి ప్రసాద్, తుమాటి నాగరాజు, మేనికొండ మధు ఉన్నారు.

మహిళా రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం, అనంతపురం లోని దక్షిణ క్షేత్ర వ్యవసాయ యంత్రముల శిక్షణ ,పరీక్షణ సంస్థ సంయుక్తంగా మహిళా రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు పై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా రెండవ రోజు బుధవారం వలేటివారిపాలెం రైతులకి వ్యవసాయ యంత్రాలపై అవగాహన, నడపడం, నిర్వహణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వ్యవసాయ పవర్ టిల్లర్ ట్రోన్స్, పవర్ వీడర్లు, నారు నాటే యంత్రాలు, విత్తనాలు విత్తే యంత్రాలు, వేరుశనగ కాయలు వలిచే యంత్రాలు, ఎరువులు , విత్తనాలు చల్లుకొనే యంత్రాలు (బ్రాడ్కాస్టర్స్) మొదలగు యంత్రాలపై మహిళలకు శిక్షణ ఇచ్చి యంత్రాలను మహిళా రైతులచే నడిపించి వారికి వాటి వినియోగం, నిర్వహణ లో శిక్షణ ఇచ్చారు. కందుకూరు కెవికె శాస్త్రవేత్తలు వివేక్ కామత్ , వెంకటేష్, అనంతపురం నుండి వచ్చిన శిక్షణ అధికారులు చెలుక రమణ, వెం కటేశులు, భాస్కర్ లు, మైరాడ ప్రతినిధులు శ్వేత , రాణి పాల్గొన్నారు.



6న ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-కందుకూరు : కలెక్టర్ ఉత్తర్వుల మేరకు కందుకూరు రెవెన్యూ డివిజన్‌స్థాయిలో గిరిజనుల భూసంబంధ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ డి హిమవంశీ తెలిపారు. ఆరోజు ఉదయం 11 గంటలకు కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని, గిరిజనులు అవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రోడ్డుపై ఇసుక పడితే జరిమానా

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి, డెబ్రిస్ తదితర సామగ్రి రవాణా సందర్భంలో లారీలు, ట్రిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల నిర్వాహకులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్లపై వాటిని వెదజల్లకుండా తరలించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. మాగుంట లేఅవుట్ వద్ద ఇసుక రవాణా చేస్తున్న వాహనదారులతో కమిషనర్ మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా వాహనాలకు సబ్జునైలపై చెక్కలను, ఇసుక పైన పట్టాను కప్పుకోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుండా, రోడ్లపై వెదజల్లితే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వారిని హెచ్చరించారు.



రైతులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం, కందుకూరు ఇన్‌చార్జి, సహాయ వ్యవసాయ సంచాలకులు కె.వి. వెంకట శేషారెడ్డి అధ్యక్షతన బుధవారం రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయాధికారిణి పి. సత్యవాణి హాజరై 5 మండలాల పరిధిలోని రైతు సేవ కేంద్రం సిబ్బంది ఈ పంట నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు నర్సోజీ మాట్లాడుతూ ఆర్. ఎస్ . కె సిబ్బందివద్దఎరువుల నిల్వలు ఎప్పటికప్పుడు డిబిటి చేయాలని సూచించారు.



వ్యవసాయ అధికారులు షేక్. అబ్దుల్ రహీం గారు, బి. రవికుమార్, డి. విజయ కుమార్, గీత ప్రకాష్, సిహెచ్ దుర్గా, జి. మధు ఉన్నారు.

5న గురుపూజోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని పెన్షనర్స్ సంక్షేమ భవనంలో ఈ నెల 5వ తేదీన గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ పత్రికలకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు , మాజీ ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రహ్మణ్యం, రాష్ట్ర అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ డి.ప్రభుదాస్ హాజరు కానున్నట్లు తెలిపారు.

విద్యుత్ సరఫరాపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు :వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయడం సిబ్బంది ప్రాథమిక కర్తవ్యమని, ఈ నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అందరూ తమ బాధ్యతలను విస్మరించకుండా ఒక క్రమశిక్షణతో నిర్వహించాలని ఏపీ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ (టెక్నికల్) కె.గురవయ్య అన్నారు.బుధవారం ఆయన నెల్లూరు రూరల్ డివిజన్ అధికారులతో విద్యుత్ భవన్ లోని స్థానిక కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలు తగ్గించేందుకు రైతులు, వినియోగదారులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించడం అధికారుల బాధ్యత అన్నారు.

మహిళలకు అండగా టిడిపి

ప్రజాశక్తి-కావలి: మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే నని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణంలో బుధవారం నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమం విజయ వంతమైంది. వేలాదిగా మహిళలు పాల్గొని ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొదటగా, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి కీర్తిశేషులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి, కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనం తరం మహిళలతో కలిసి సెల్ఫీ పాయింట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. అక్కడి నుండి ట్రంక్ రోడ్డు సెంటర్ వరకు ర్యాలీ కొన సాగింది. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ స్త్రీలు సృష్టికి మూలమన్నారు. కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు అర్షదా బేగం, పద్మావతి శ్రీదేవి, అశ్వని,మద్దూలూరి సునంద, జనసేన వీర మహిళ కొల్లాల లక్ష్మి అల్లూరు, దగదర్తి, బోగోలు, కావలి అర్బన్, కావలి రూరల్ మండలాల నుండి పెద్ద ఎత్తున మహిళలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న ఎంఎల్ఏ

తలసేమియా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి: రక్తహీనత ఉన్న చిన్నారులకు ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, వారికి రక్తశాతం తక్కువగా ఉన్నవారికి అండగా ఉంటామని కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్, తలసేమియా డే కేర్ సెంటర్ కన్వీనర్ కె హరినాథ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని తుఫాన్ నగర్ జనరల్ కాలనీ, అంగన్వాడీ కేంద్రంలో రెండు నెలల నుండి 12 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులకు రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ, పట్టణం, పరిసర ప్రాంతాలలోని పేద కాలనీలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెంగళ రావు నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మహేష్, సూపర్వైజర్ ప్రసాద్, రమాదేవి, రెడ్ క్రాస్, అంగన్వాడీ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-విడవలూరు: వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. విడవలూరు గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో విడవలూరు, పార్లపల్లి, వరణి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. విడవలూరు సొసైటీ చైర్మన్ గా పొన్నలూరు పురంధర్ రెడ్డి సభ్యులుగా చింతగింజల కృష్ణ, తిరకాల నాగేశ్వరరావు పార్లపల్లి సొసైటీ చైర్మన్ గా వేగూరు చంద్ర , సభ్యులుగా బత్తిన రామసుబ్బారెడ్డి, తదితరులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యమన్నారు.కార్యక్రమంలో విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, చెముకల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, సత్యారెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి పాల్గొన్నారు.


నూతన కమిటీతో ఎంఎల్ఏ ప్రశాంతిరెడ్డి

ఫైర్ స్టేషన్ పలు గ్రామాలకు ఉపయోగం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం: బుచ్చిరెడ్డిపాళ్లెం పట్టణం మలేదేవి కాలువ పక్కన పాత డంపింగ్ యార్డ్ స్థలంలో నిర్మించబోతున్న ఫైర్ స్టేషన్ ద్వారా పరిసర గ్రామాలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని చైర్పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు.నూతనఫైర్ స్టేషన్ కు కేటాయించిన స్థలాన్ని బుధవారం ఆమె వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అగ్నిమాపక సిబ్బందితో కలిసి డంపింగ్ యార్డ్ చెత్తను జెసిబిల ద్వారా తొలగించడం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో నిర్మించబోతున్న ఫైర్ స్టేషన్ కు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేసిన కృషి వల్ల పట్టణంలో ఫైర్ స్టేషన్ మంజూర అయిందన్నారు. ఎన్నో సంవత్సరాల నాటి కోరిక ఇప్పటికి నెరవేరేందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎ యరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు మల్లారెడ్డి, రాచూరి సత్యనారాయణ, తెదేపా నాయకులు ఇప్పగుంట పటేల్ రెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులందరూ ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు కెనరా బ్యాంకు మేనేజర్ సురేష్ బాబు తెలిపారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్‌నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని ఆర్థిక ప్రణాళికను కూడా రూపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ మోహన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటే భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ఆత్మకూర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ రజత్ మహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా సైబర్ నేరాల నివారణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ తెలియచేయకూడదని తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. కార్యక్రమంలోరిసోర్స్ పర్సన్ సతీష్, ట్రైనర్ రాజేష్, కాలేజీ ప్రిన్సిపల్ విజయ్‌భాస్కర్‌రెడ్డి మాట్లాడారు.



జెవివి పట్టణ మహాసభ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక నూతన కమిటీని స్థానిక రవి నర్సింగ్ హోంలో మంగళవారం రాత్రి జరిగింది. కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక మహాసభలో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో జెవివి కావలి పట్టణ అధ్యక్షులుగా తోట. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారిగా టి. సుబ్బరామ శర్మతో నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా డాక్టర్ బెజవాడ. రవికుమార్, ఉపాధ్యక్షులుగా పి. జానకిరామ్, కె. హరినారపరెడ్డి, సి. కల్లయ్య, ఎస్ కె ఖాదర్ భాష, శ్రీకర్ల. వెంకయ్య, కందికట్టు. నారాయణ, సహాయ కార్యదర్శులుగా జి. కళ్యాణి, సి. శారద, గునుకుల. శివయ్య, అమిరిశెట్టి. హజరతయ్య, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మూఢనమ్మకాలపై వ్యతిరేకంగా చేయాల్సిన పోరాటాలను ముందుకు తీసుకుపోవాలన్నారు. అదేవిధంగా ఈ మహాసభను జయప్రదం చేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి వేములపాటి. మాధవ పాల్గొన్నారు.


నూతనంగా ఎన్నికైన సభ్యులు

పక్కా గృహాలకు మరమ్మతులు చేపట్టండి

ప్రజాశక్తి-ముత్తుకూరు


మండలంలోని పక్కా గృహాలకు మరమ్మతులు చేపట్టాలని మండల వ్యకాస సభ్యులు పెడకాల శీనయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేలటూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ తరలింపు పైన ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించి గ్రామ సభను రెవెన్యూ శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి థర్మల్ కేంద్రాల అధికారులు పాటు ఆర్‌డిఓ అనూష, తహశీల్దార్ స్వప్న, కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజినీరు అశోక్ , స్థానిక అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ సభ నిర్వహించిన అధికారులు గ్రామస్తుల అభిప్రాయాన్ని తీసుకున్నారు. కాలుష్యం ఎక్కడ కూడా లేదని చెబుతున్న సంబంధిత పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఉన్నతాధికారులపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు పెడకాల మాట్లాడారు. కాలుష్యంతో గ్రామం అధ్వానంగా మారిందన్నారు. సాధ్యమైనంతవరకు ఏకాభిప్రా యంతో గ్రామాన్ని తరలించాలని డిమాండ్ చేశారు. తరలింపు జరిగేంత వరకు నేలటూరు పాలెం మాదిరిగా స్థానికులకు ప్రతినెలా ప్యాకేజీ, బియ్యం పంపిణీ చేయాలని అధికారులను కోరారు. కాలుష్యాన్ని నియంత్రణ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులు చెప్పిన డిమాండ్లను కలెక్టర్‌కు నివేదిక రూపేణా అందజేస్తామని ఆర్‌డిఓ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గడ్డం అంకయ్య, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యకాస నాయకులు

అభివృద్ధిని ఓర్వలేక ఆరోపణలు

ప్రజాశక్తి-దగదర్తి

ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో దగదర్తి, రాచర్లపాడు కాలువ ఆధునికీకరణ చేస్తుండగా ఓర్వలేక నాసిరకం పనులు చేస్తున్నారని వైసిపి నాయకుడు ఎం. సుబ్బానాయుడి అనడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి అన్నారు బుధవారం కాలువ దగ్గర విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం మాలేపాటి సుబ్బానాయుడు డి. ఆర్ ఛానల్ పనులను పరిశీలించి పనులు నాసిరకంగా జరుగుతున్నాయని అసత్య ప్రచారాలు చేశారన్నారు.దగదర్తి, బుచ్చి రోడ్డులో ఉన్న ఆర్ అండ్ బి బ్రిడ్జి కింద సపోర్ట్ బల్లలు చూపించి పనులు నాసిరకంగా చేస్తున్నారని నిందలు వేశారన్నారు. ఆర్ అండ్ బి బ్రిడ్జి డి.ఆర్ ఛానల్ కి ఏమి సంబంధం కూడా తెలియని మాలేపాటి మాట్లాడటం హాస్యాస్పదం గా ఉందన్నారు. డియర్ ఛానల్ కాంట్రాక్టర్ వద్ద కోటి యాభైలక్షలు కమిషన్ అడిగింది నిజం కాదా అని కమిషన్ ఇవ్వలేకపోవడంతో ఇలాంటి నిందలు వేయడం సబబు కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరం లోనే కావలిలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ని చూసి ఓర్వలేక వైసీపీ వాళ్ళతో చీకటి ఒప్పందం కుదుర్చుకొని ఇలాంటి నిందలు వేస్తే సహించేది లేదని మండిపడ్డారు. డిఆర్ ఛానల్ కాలువకు సంబంధించిన నాలుగు ఎకరాలు ఒకటిన్నర కోటి విలువ చేసే శివాయి భూమి ని ఆక్రమించు కుంది మీరు కాదా అని అన్నారు. మీరు నిజాయతీపరులైతే రేపు జెసిబి తీసుకొచ్చి నువ్వు ఆక్రమించుకున్న భూమిని కాలువకు ఇస్తావా అని సవాలు విసిరారు. ఇంకోసారి మా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి జోలికి వస్తే ఖబడ్దార్ మాలేపాటి ని అంతు తెలుస్తాం అని మండిపడ్డారు. కార్యక్రమంలో పమిడి రవికుమార్ చౌదరి, గున్నం రెడ్డి,.హరి కిషోర్ రెడ్డి, టిడిపి మండల సీనియర్ నాయకులు , అల్లం హనుమంతరావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ముగిసిన మహిళా ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి-మర్రిపాడు: జిల్లా పశుసంవర్ధక శాఖ మహిళా ఉద్యోగుల సమావేశం జయప్రదమైంది. ఈ సమావేశంలో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందు మీనన్ నరాల వ్యాధులు గురించి పలు విషయాలను తెలియజేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ ఆవశ్యత గురించి తెలియజేశారు. పొక్స్ చట్టం గూర్చి వివరించారు. ఆహారంలో ఎంత శాతం ఉప్పు తీసుకోవాలో తెలిపారు. షఉ వేసుకొని అర గంట పాటు నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో 93మంది పశు సంవర్ధక శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎరువుల వాడకం తగ్గించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని పడమటి నాయుడు పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు జి లక్ష్మీ మాధవి పాల్గొని మాట్లాడుతూ ఎరువుల వాడకం తగ్గించి అవసరమైన మేరకు యూరియా ఇతర ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. రైతులు ఈ పంట నమోదు చేయించుకొని ప్రభుత్వ పథకాలకు అర్హులు కావాలని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ఎన్ కవిత పంటల బీమా పథకము గురించి వివరించి, మిరప పంటను సందర్శించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల విస్తరణాధికారి వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ కులు మల్లెం కొండయ్య, టిడిపి నాయకులు శ్రీనివాసులు, కొండారెడ్డి, పెంచలయ్య రైతులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కాకాణిని కలిసిన మేకపాటి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని జిల్లా వైసిపి కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలసి మర్యాదపూర్వకంగా కలిశారు.కూటమి ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టడంతో జైలుకు వెళ్లి బెయిల్ పై తిరిగి వచ్చిన మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులతో కలసి విక్రమ్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించారు.నంతరం వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలపై చర్చించారు.


సన్మానిస్తున్న దృశ్యం

మాజీ మంత్రి కాకాణిని కలిసిన నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, మహిళా విభాగం జోనల్ ప్రెసిడెంట్ కాకాణి పూజితలను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ పార్టీ నాయకులు నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో బుధవారం కలిశారు. వారిరువురికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈసందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆత్మకూరు పార్టీ పరిస్థితులు గురించి మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్టీ నాయకులు కాకాణి పూజితను కలిసి శాలువాతో కప్పి పార్టీ రాష్ట్ర పదవి చేపట్టినందుకు అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర మున్సిపల్ విభాగ కార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీసెల్ కొండా వెంకటేశ్వర్లు, జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు మాముడూరు సుధాకర్ రెడ్డి, ఆంద్రా సుబ్బారెడ్డి, నోటి వినయ్ మారెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందుల షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-దగదర్తి: మండల పరిధిలోని చెన్నూరు, దగదర్తి ఎరువుల, పురుగు మందుల షాపులను నిఘా, పర్యవేక్షణ శాఖ అధికారులు ఏ శ్రీహరి పి వేణుగోపాల్ బుధవారం తనిఖీ చేశారు. చెన్నూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్, శ్రీ అన్నపూర్ణ రైతు డిపో షాపులను తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా ఉన్నాయని ధ్రువీకరించారు. తర్వాత దగదర్తి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ షాప్‌లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షాపులో కొనుగోలు చేసిన ప్రతి ఎరువులకు రైతులకు కచ్చితంగా బిల్ ఇవ్వాలని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే కేసులు నమోదు చేస్తామన్నారు.స్టాక్ నిల్వ బోర్డు, స్టాక్ రికార్డులు ఈ పాస్ మిషన్ తో సరిపోవాలని తెలియజేశారు.

సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: ఇంజనీరింగ్ విద్యార్థులకు సంబంధించి కళాశాలలో నిర్వహిస్తున్న సదస్సులను వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశా లలో ఇండస్ట్రీ ఇన్స్టిట్యూట్ ఇంటర్ఫేసియల్ ఆధ్వర్యంలో కెరియర్ అవకాశాలపై బీటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి అవగాహన సదస్సులు విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో ఎంతో కీలకపాత్ర పోషిస్తాయన్నారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. పవన్‌కుమార్, ఐఐసీసీ డీన్ డాక్టర్ పి. చక్రపాణి, అధ్యాపకులు, విభాగాధిపతులు ఉన్నారు.



గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి: కావలి దగ్గర కాలేరి గుంట గిరిజన కాలనీలో అన్నదానం కార్యక్రమం బుధవారం టైమ్ టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్ ఆధ్వర్యంలో బిరియాని ప్యాకెట్స్ అందజేశారు.కార్యక్రమం లో. రూపేష్ బాబు, గిరిజనులు పాల్గొన్నారు.


ఆస్పత్రిలో చికిత్సపొందున్న వారిని పరామర్శిస్తున్న నాయకులు

మెరుగైన వైద్యం అందించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలోని అప్ప సముద్రం గ్రామంలో వినాయక నిమజ్జనం న బాణాసంచా పేలుడులో గాయాలైన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే అభం శుభం తెలియని చిన్నారులు పడుతున్న బాధలను చూసి చలించానని వైద్యం అందుకుంటున్న యువతే యువకులను సందర్శించి వారి కుటుంబ సభ్యులను పమర్శించారు. అనంతరం ఆత్మకూరు ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్నా వారి కుటుంబ సభ్యుల నుండి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జరుగుతున్న చికిత్సలను హాస్పిటల్ సూపరింటెం డెంట్‌ను కలసి ప్రస్తుతం అందిస్తున్న వైద్యమును అడిగి తెలుసుకొని సరైన వైద్యం అందించి వారిని త్వరగా కోలుకోనేల వైద్యం అందించాలని ఆమెకు విన్నవి ంచారు. కార్యక్రమంలో వింజమూరు మండల టిడిపి కన్వీనర్ గూడా నర్సారెడ్డి, దుత్తలూరు మండల మాజీ ఎంపీపీ శ్రీకుర్తి రవీంద్రబాబు,చల్ల కొలుసు రమణయ్య పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం 32వ వార్డు భవానీ పురంలోని కనకదుర్గమ్మ అమ్మ వారి దేవస్థానంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్క రించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలగ కుండా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని కోరారు.



రైతులకు సేవలందిస్తాం

ప్రజాశక్తి-బిట్రగుంట: నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా మండలంలోని రైతులకు సేవలందిస్తామని నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు . బోగోలు మండలం చెంచులక్ష్మి పురం గ్రామంలో ఉన్న నాగులవరం ప్రాథమిక వ్యవసాయ సాకార సంఘం కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కావలిశాసనసభ్యులు దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ సోమశిల డైరెక్టర్, కావలి కాలవ డైరెక్టర్ కండ్లగుంట మధుబాబు నాయుడు, వ్యవసా సహకార సంఘం చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, సహకార సంఘం డైరెక్టర్లులు లక్కాకుల మాధవరావు, వాయిల సుధా, మాజీ వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ యర్రం వెంకటేశ్వర్ రెడ్డి,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతు సంఘ: ఖండన

ప్రజాశక్తి-మర్రిపాడు: సోలార్ భూనిర్వాసిత ప్రాంతాల్లో పరిశీలనకు వెళ్లిన ఏపీ రైతు సంఘం నాయకులపై అనంతపురం జిల్లా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యలను ఏపీ రైతు సంఘంజిల్లా కార్య దర్శి మూలి వెంగ య్య ఖండించారు .గుంతకల్లు నియోజక వర్గంలోని గుత్తి పామిడి మండలాల లలోని పది గ్రామాల్లో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లను రెన్యూ విక్రమ్ సంస్థ ఏర్పాటు చేస్తుంది. లీజు పద్ధతిలో దళారుల చేత అధికార పార్టీ నాయకులు బెదిరింపులతో భూసేకరణ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అందులో భాగంగా ఆ భూములను పరిశీలించేందుకు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి జిల్లా మండల నాయకులు గ్రామాల్లో పర్యటనకు వెళ్లారు.ఎమ్మెల్యే తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. రైతు సంఘం నాయకులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

జన్మదిన వేడుకలో ఎంఎల్ఏ 'కావ్య'

ప్రజాశక్తి-కావలి: కావలి రూరల్ మండలం, చెన్నాయపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అరగల కృష్ణయ్య మనవడు, జన్మ దిన వేడుకల్లో కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, కార్యకర్తలున్నారు.